నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

ఆదివారం05
మే 2024
పేజీలు 8

# కులం, మతం చూడలేదు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేశా.

-ప్రతి పేదవాడు ఉన్నత స్థాయిలో ఉండాలి.
-ముస్లింలకు మైనారిటీలకు అండగా ఉంటా .
-లంచాలు లేని ప్రభుత్వం ఉండాలంటే వైయస్సార్
-కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి
రావాలి-వైయస్ జగన్మోహన్ రెడ్డి.







**నెల్లూరు పొలిటికల్(మేజర్ న్యూస్ )**కులం, మతం చూడలేదు ప్రతి ఒక్కరి సంక్షేమ పథకాలు అందజేశా,ప్రతి పేదవాడు ఉన్నత స్థాయిలో ఉండాలని వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ 59 నెలల పాలనలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన మీ బిడ్డ మీ ఆశీస్సుల కోసం మీ ముందుకు వచ్చాడని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గాంధీ బొమ్మ సెంటర్లో మేమంతా సిద్ధం సభలో సీఎం జగన్ మాట్లడుతూ మరో తొమ్మిది రోజుల్లో ఎన్నికల కురుక్షేత్రం జరుగునుంది. ఇది కేవలం ఎమ్మెల్యే ఎంపీలను ఎందుకులే ఎన్నికలు మాత్రమే కాదు. మీ ఐదేళ్ల భవిష్యత్తు ధరించి ఎన్నికలు. పథకాలు కొనసాగింపు నిర్ణయించే బోయ ఎన్నికలు. మీ జగన్ కు ఓటేస్తే పథకాలను కొనసాగింపు. ఇంటింటి అభివృద్ధి. అదే పొరపాటున చంద్రబాబుకి ఓటేస్తే. పథకాలన్నీ ముగింపు. మళ్లీ మోసపోవడం. చంద్రబాబును నమ్మడం అంటే కొండచిలువ నోట్లో తలపెట్టినట్లే. చంద్రబాబు మోసాలను ఓడించటానికి పేదవాడి గెలిపించడానికి విలువలకు విశ్వసనీయతకు మరోసారి ఓటు వేయడానికి మీరంతా సిద్ధమా అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. మాటకొస్తే చంద్రబాబు 14 ఏళ్ల సీఎం అంటారు. 14 ఏళ్లలో ఆయన చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. మీ జగన్ 59 నెలల్లో విడుదల చేసినన్ని స్కీములు 14 ఏళ్లలో ఆయన చేశారా అని ప్రశ్నించారు. మూడుసార్లు సీఎంగా పనిచేసిన చంద్రబాబు పేరు చెబితే పేద ప్రజలకు గుర్తొచ్చే ఒక్క అభివృద్ధి పని లేదన్నారు. బాబు పేరు చెప్తే గుర్తుకొచ్చే ఒక్క స్కీము లేదు ఒక మంచి పని లేదన్నారు. మీ బిడ్డ జగన్ ఏ వివక్ష లేకుండా నేరుగా బటన్ నొక్కి మా అక్క చెల్లెమ్మ కుటుంబాలకు 2 లక్షల 70 వేల కోట్ల రూపాయలు ఇచ్చాను అన్నారు. గతంలో ఎప్పుడు జరిగిన విధంగా రాష్ట్ర చరిత్రలో నాలుగు లక్షల ఉద్యోగాలు ఉంటే రెండు లక్షల 30 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. మేనిఫెస్టివల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం హామీల అమలు చేశామన్నారు. ఇంత చేసిన జగన్ ప్రభుత్వాన్ని చంద్రబాబు అబద్ధాలు చెబుతున్నారని అన్నారుజగన్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏంటో నెల్లూరు నుంచి చూపిద్దాం అందరూ సిద్ధమేనా అని పిలుపునిచ్చారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కొత్తగా 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నామని తెలిపారు. కొత్తగా 4 సీపోర్ట్స్ నిర్మిస్తుందన్నారు. ఫిషింగ్ హార్బర్లు కడుతుందన్నారు. ఫిష్ లాండింగ్ సెంటర్స్. నెల్లూరు జిల్లాలో రామయ్య పట్నం పోర్టు. జువ్వల దీన్నే ఫిషింగ్ హార్బర్. పూర్తయిపోవచ్చు అని ఇవన్నీ అభివృద్ధి కాదా ..? ప్రశ్నించారు. నాడు నేడు పథకం కింద పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేశామన్నారు. మీ బిడ్డ ప్రభుత్వం వచ్చేవరకు మీరు ఎప్పుడైనా ఊహించరా ప్రభుత్వ పాఠశాలలో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయని అని ఆయన అన్నారు. ఎన్నడూ లేనివిధంగా గ్రామ స్వరాజ్యానికి పలికేమన్నారు. గ్రామ సచివాలయాలతో పాటు విలేజ్ క్లినిక్స్ ఏర్పాటు చేశామన్నారు. రెండు లక్షల 60 వేల మంది వాలంటీర్లు ప్రజా సేవలో నిమగ్నమై ఉన్నారన్నారు. ఇంటి వద్దకే సంక్షేమం, ఇంటి వద్దకే పథకాలు ఇంటి వద్దకే పెన్షన్, ఇంటి వద్దకే రేషన్, ఇచ్చిన ఘనత మాదన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తికాక ప్రకాశం జిల్లా లో ఫ్లోరిన్ బాధితులను పట్టించుకున్న పాపాన ఏ ప్రభుత్వం పోలేదని అన్నారు. అలాంటిది మన ప్రభుత్వం వచ్చాక పనులు పూర్తి చేసి ప్రకాశం జిల్లా ప్రజలకు నీళ్లు అందిస్తున్నామన్నారు. నెల్లూరు మ్యారేజ్ .సంఘం బ్యారేజ్. పూర్తి చేసింది జాతి కల్మతం చేసింది మన ప్రభుత్వమే అన్నారు. చిత్రపతి రిజర్వాయర్. గండికోట రిజర్వాయర్. పులిచింతల రిజర్వాయర్, ఈ అన్ని రిజర్వాయర్లో పూర్తిగా నీళ్ళు నింపుతున్నామంటే ఆ గత మాతన్నారు. ఎయిర్ పోర్ట్ లో విస్తరణ మా హయాంలోనే జరుగుతుందన్నారు. మూడు ఇండస్ట్రీ కాలిడార్స్, పనులు ఉరుకులు పరుగులుగా సాగుతున్నాయని తెలిపారు. చంద్రబాబు హయాంలో రాష్ట్రానికి ఎప్పుడు రానీ పారిశ్రామికవేత్తలు, ఈనాడు రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడానికి వస్తున్నారు. ఐదేళ్ల చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు 32 వేల కోట్లు అయితే జగన్ ప్రభుత్వం వచ్చాక లక్ష కోట్లు అన్నారు. ఇవన్నీ కాకుండా పేదవాళ్ల అభ్యున్నతికి 130 సార్లు బటన్ నొక్కానని జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. ఇంత అభివృద్ధి జరిగినా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ తప్ప ఇంకేదైనా ఉందా అని ఆయన చంద్రబాబును అడిగారు. కులం మతం ప్రాంతం వర్గం చివరికి ఏ పార్టీకి వాళ్లు ఓటు వేశారా అనేది కూడా చూడకుండా సంక్షేమ పథకాలు అందించామని ఆయన అన్నారు. చంద్రబాబుల ఊసరవెల్లి రాజకీయాలు చేయలేదన్నారు. నాలుగు శాతం ముస్లింలకు రిజర్వేషన్ ని రద్దు చేస్తామంటున్న పార్టీతో జత కట్టిన ఘనుడు చంద్రబాబు అన్నారు. ముస్లిం మైనార్టీలను మోసం చేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నాడని ఎవరు ఆయన మాటల్లో నమ్మొద్దని ఆయన పిలుపునిచ్చారు. ఆరు నూరైనా ముస్లింల నాలుగు శాతం రిజర్వేషన్ ఉండేలా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు.ఇది మీ జగన్ మాట వైయస్సార్ బిడ్డ మాట అని ప్రజలకు మాటిచ్చారు.,. ఇలాంటి మాట బిజెపి మోడీ ముందు చంద్రబాబు మాట్లాడగలరా అని ప్రశ్నించారు. వెనకబడిన తరగతులకు ఇచ్చిన ఇలాంటి రిజర్వేషన్లు రాజకీయం చేస్తూ వారి జీవితాలతో చెలగాటం కరెక్టేనా ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలన్నారు.

**ముస్లింలకు మాటిస్తున్న...**

నాలుగు రిజర్వేషన్. యన్ అర్ సి, సి ఎ ఐ కానివ్వండి ఏమైనారిటీ అంశమైన కానీ మైనారిటీ మనోభావాలకు దెబ్బ తినే విధంగా ఎవరు ప్రవర్తించిన దానికి వ్యతిరేకంగా వైసీపీ ప్రభుత్వం నిలబడుతుందని ఆయన తెలిపారు. మైనారిటీలకు నాలుగు శాతం రాజకీయ రిజర్వేషన్ ఇచ్చిన ఘనత మాకే దక్కుతుందని వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. 175 స్థానాలలో 7 మైనారిటీ ఇచ్చిన ఘనతమాదన్నారు.గ్రామం నుంచి రాష్ట్రం దాకా అందరి ఆత్మ గౌరవం పెంచడమే నా ధ్యేయమన్నారు. మీ బిడ్డ మంచి చేశాడనిపిస్తే మీరే సైనికుల నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 2014లో చంద్రబాబు హామీలు ఇచ్చిన పాంప్లేటును ఆయన ప్రజలకు చూపించారు. అప్పుడు ఆయన ఇచ్చిన మేనిఫెస్టివల్ ని నమ్మి 2014లో గెలిపిస్తే 2019 లోపు అవేవీ నెరవేరలేదని తెలిపారు. అవినీతి రహిత పాలన రావాలంటే మరోసారి ప్రజలందరూ రెండు బట్టలు నొక్కి 175 కు 175 ఎంపీ 25 స్థానాలు గెలిపించేందుకు మీరు సిద్ధమేనా అని అన్నారు.అక్కడో ఇక్కడో ఎక్కడో మన గుర్తు తెలియని వారు ఉంటే అన్నా మన గుర్తు ఫ్యాన్ అంటూ ఫ్యాన్ గుర్తు నమోనాను జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు చూపించారు.

– మంచి చేసిన మన ఫ్యాను ఇంట్లో ఉండాలి. చెడు చేసిన సైకిల్ ఇంటి బయట ఉండాలని తాగేసిన టీ గ్లాస్ షింక్ లో ఉండాలి, అని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజల సమక్షంలో నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిని, నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయ సాయి రెడ్డిను దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలోకి జోరందుకుంటున్న వలసలు

- డాక్టర్ పొంగూరు నారాయణ సమక్షంలో టీడీపీలో చేరిన పలువురు నాయకులు, అభిమానులు
- టీడీపీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన నారాయణ
- రాష్ట్రాభివృద్ధి కావాలంటే విజనరీ నేత చంద్రబాబును గెలిపించుకోవాలి
- రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్‌ను ఇంటికి పంపేందుకు సిద్ధమవ్వాలి
- యువగళం పథకం ద్వారా 20 లక్షల ఉద్యోగాలు కల్పన
- ఉద్యోగం వచ్చేవరకు యువగళం నిధి కింద నెలకు రూ.3వేలు అందజేత
- నెల్లూరు సిటీలో జోష్ నింపుతోన్న డాక్టర్ పొంగూరు నారాయణ

2లో...



## రైతు బాంధవుడు నారా చంద్రబాబు నాయుడు

నదుల అనుసంధానం చంద్రబాబు ఘనత

రైతులకు 9 గంటల విద్యుత్తు ఇచ్చిన ఘనుడు నారా చంద్రబాబు నాయుడు

ఉదయగిరి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్

5లో...



## పది రోజులు మాత్రమే విజయ్ సాయి రెడ్డి అందుబాటులో ఉంటాడు.

- ఈనెల 14 నుంచి ఫోన్ కూడా లిఫ్ట్ చేయడు.
- వేమిరెడ్డి దంపతులు ఎప్పుడు జిల్లా వాసులకు అందుబాటులో ఉంటారు.
- వైసీపీ నేతలు చెప్పే అబద్ధాలు నమ్మకండి.
- ప్రసన్న అవినీతిపై రుజువులు తీసుకొస్తా.
- వేమిరెడ్డి దంపతులు



3లో...

# కోవూరు నియోజకవర్గం

## నేడే వైఎస్ షర్మిల రాక

**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్ :-** రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కోవూరు రానున్నట్లు నెల్లూరు డి సి సి అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి తెలిపారు , నెల్లూరు జిల్లా పార్లమెంటరీ అభ్యర్థి శ్రీ కొప్పుల రాజు మరియు జిల్లా అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థులు రాబోయే ఎలక్షన్లలో విజయ డంఖా మోగించేందుకు,ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీమతి లివైఎస్ షర్మిలారెడ్డికోవూరుబజార్ సెంటర్ నందు ఆదివారం సాయంత్రం 3 గంటల నుండి 5గంటల వరకు న్యాయ యాత్రజరుపబడును. ఈ బహిరంగ సభ కు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఇండియా కూటమి కార్యకర్తలు, వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## రెండవ వార్డులు ఇంటింటి ప్రచారం



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** నగర పంచాయతీలోని రెండో వార్డు కౌన్సిలర్ తెలుగుదేశం పార్టీ నాయకులు జూగుంట కళ్యాణ్ ఆధ్వర్యంలో శనివారం రెండో వార్డులో టిడిపి కోవూరు నియోజకవర్గ అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గెలుపు కోరుతూ ముమ్మర ప్రచార నిర్వహించారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పై ప్రజలకు వివరించారు. సంక్షేమం కావాలంటే బాబు రావాలి అంటూ ప్రచారం చేశారు. నిరుద్యోగ యువతకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి టిడిపి ఇవ్వనున్నది అన్నారు. పరిశ్రమను స్థాపించి ఐదు సంవత్సరాల కాలంలో 20 లక్షల ఉద్యోగాలు టిడిపి ఇస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, నెలకు 1500 రూపాయలు అందించినున్నదన్నారు. కోవూరు నియోజకవర్గంలో ఎన్డీఏ అభ్యర్థిని వేమరెడ్డి ప్రశాంతి రెడ్డి పార్లమెంటుకు పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ్ జాబ్స్ అధినేత పురుషోత్తం, మోజామ్,సుల్తాన్,ఫయాజ్,హారూన్,సాదిక్, షాజహాన్,ఇమ్రాన్,నికిల్,నిషిత్ తదితరులు ఉన్నారు.

## హెూరెత్తిస్తున్న ఎండలు, వడగాలులు

**మర్రిపాడు మేజర్ న్యూస్:** మెట్ట ప్రాంతమైన మర్రిపాడు మండలంలో రోజురోజుకీ ఎండలు వడగాలులు హెూరెత్తిస్తున్నాయి. మండలంలో ఎక్కువ భాగం కొండ ప్రాంతం ఉన్నందున వడగాలుల తీవ్రత ఎక్కువైంది. దీనికి తోడు ఎండ తీవ్రత తోడైంది. ఫలితంగా వృద్ధులు చిన్నారులు తల్లడిల్లి పోతున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఎండ తీవ్రత తగ్గుముఖం పట్టిన పాపాన పోవడం లేదు. ఏప్రిల్ మాసం చిన్నగా ముగిసిందిలే అనుకున్న తరుణంలో మే నెలలో మరి ఉష్ణోగ్రతలు రోజురోజుకీ పెరిగిపోతున్నడంతో మండల ప్రజలు తలడిల్లిపోతున్నారు.

## మేలు జరగాలంటే మేకపాటికి ఓటేయండి ఎంపీపీ సంపూర్ణమ్మ

**అనంతసాగరం ( మేజర్ న్యూస్)** ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్న, మేలు జరగాలన్న వైయస్సార్సీపి అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని అనంతసాగర మండల పరిషత్తు అధ్యక్షురాలు పెయ్యల సంపూర్ణమ్మ అన్నారు. శనివారం మండలంలోని పాతదేవరాయపల్లిలో ఎంపీపీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే, ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు క్రమం తప్పకుండా అందాలంటే వైసిపి ప్రభుత్వం రావాలని అన్నారు. గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి, ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నేడు మర్రిపాడులో మేకపాటి ప్రచారం

**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండలంలో ఆదివారం ఆత్మకూరు వైసీపీ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు మండల వైసీపీ శ్రేణులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పి.కంద్రిక, పొంగూరు, కేతిగుంట, పడమటి నాయుడుపల్లి పంచాయితీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారన్నారు. కావున మండలంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనాలని పేర్కొన్నారు.

# పది రోజులు మాత్రమే విజయ్ సాయి రెడ్డి అందుబాటులో ఉంటాడు.

**- ఈనెల 14 నుంచి ఫోన్ కూడా లిఫ్ట్ చేయడు.**
**- వేమిరెడ్డి దంపతులు ఎప్పుడు జిల్లా వాసులకు అందుబాటులో ఉంటారు.**
**- వైసీపీ నేతలు చెప్పే అబద్ధాలు నమ్మకండి.**
**- ప్రసన్న అవినీతిపై రుజువులు తీసుకొస్తా.**
**- వేమిరెడ్డి దంపతులు**

**విడవలూరు మేజర్ న్యూస్.** నెల్లూరు వైసీపీ ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న వేణుంబాక విజయసాయిరెడ్డి మరో పది రోజులు మాత్రమే జిల్లాలో ఉంటాడని ఆ తర్వాత కనిపించడని ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికల తర్వాత 14వ తేదీ నుంచి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు చేసే ఫోన్ కూడా లిఫ్ట్ చేయడని నెల్లూరు టిడిపి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆరోపించాడు విడవలూరు మండలం ఊటుకూరులో కోవూరు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో కలసి శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తొలుత స్థానిక టిడిపి నాయకుడు రామిరెడ్డి విజయ భానురెడ్డి బిజెపి నాయకులు కనపర్తి నాగేంద్ర ఆధ్వర్యంలో భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు వైసీపీ ఎంపీ అభ్యర్థిగా ఉన్న విజయసాయిరెడ్డినీ ఆ పార్టీ ఎక్కడి నుంచో అరువు తీసుకువచ్చారని గుర్తు చేశారు దీంతోనే ఆ పార్టీ ఓటమి ఖాయం అయిపోయిందని భీమా వ్యక్తం చేశాడు ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికల తర్వాత జిల్లాలో టిడిపి జెండాను ఎగరవేయటం ఖాయం అన్నారు దీని కోసంగా జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల ప్రజలు నాయకులు కార్యకర్తలు ఎదురుచూస్తున్నారని కచ్చితంగా జిల్లాలో టిడిపి జెండాను ఎగరవేస్తామని తెలిపారు ముఖ్యంగా వైసీపీ నాయకులు చేస్తున్న ఆరోపణలు నమోదు అని మేము ఈ జిల్లా వాసులమేనని మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని గుర్తు చేశారు ఈనెల 13వ తేదీ న జరిగే ఎన్నికల్లో ప్రతి ఓటర్లకు ఇచ్చే రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి కోవూరు టిడిపి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని నెల్లూరు టిడిపి ఎంపీగా నన్ను గెలిపించాలని ఆయన కోరారు.

**ప్రసన్న అవినీతికి రుజువులు తీసుకొస్తా.**

ఐదు సంవత్సరాలలో కోవూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన అవినీతిపై రుజువులు తీసుకొస్తానని కోవూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు ఐదు సంవత్సరాలలో కోవూరు నియోజకవర్గంలో అరాచకాలు అవినీతి పెట్రేగిపోయిందని ఆవేదన చెందారు ముఖ్యంగా ఇసుక మాఫియా గ్రావులు మాఫియా తో పాటు చిరు వ్యాపారుల వద్ద నుండి వసూళ్లను కూడా చేయటం జరిగిందన్నారు ఇకపై అలాంటి ఉండవని ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికల తర్వాత కోవూరు అవినీతి రహిత నియోజకవర్గం గా మార్చి చూపిస్తానని అన్నారు ముఖ్యంగా చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకుంటే ప్రతి సంవత్సరం జిల్లాలో నాలుగు లక్షల ప్రత్యక్ష పరోక్ష ఉద్యోగాలు ఇప్పించడం జరుగుతుందన్నారు అంతేకాకుండా యువతకు ఉపాధి కల్పన విషయంలో పరిశ్రమలు తీసుకొచ్చే సత్తా కేవలం చంద్రబాబు నాయుడుకు మాత్రమే ఉందని గుర్తు చేశారు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేసుకుంటే మన పిల్లలు ఇతర రాష్ట్రాలకు ఉపాధి కోసం వలసలు వెళ్లాల్సిన అవసరం లేదని అన్నారు టిడిపి అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సంవత్సరానికి మూడు సిలిండర్లు తోపాటు ప్రతి విద్యార్థికి 15000 రూపాయలు తల్లివందనం పేరట ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వంశీకృష్ణారెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి శ్రీనివాసులురెడ్డి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# నాయుకులు, నువ్వు తాంబూలం ఇస్తే వస్తారు , మేము డబ్బులు ఇస్తే వస్తున్నారా..?

## పదేపదే నాయకులు డబ్బులు ఇస్తే వస్తున్నారు అనడం హాస్యాస్పదంగా

**(మేజర్ న్యూస్) ఇందుకూరుపేట మండలం** నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలంలో నిడుముసలి, ముదివర్తిపాలెం, కృష్ణాపురం గ్రామాలలో కోవూరు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధికార ప్రతినిధి పొలం రెడ్డి దినేష్ రెడ్డి, నియోజకవర్గ యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఇందుకూరుపేట మండలంలో నాయకులు మారుతున్నారంటే, నీవల్ల వారు బాధలు పెద్దరని అర్థమని తెలిపారు. అంతేగాని, నువ్వు తాంబూలం ఇస్తే వస్తారని, మేము డబ్బులు ఇస్తే వస్తున్నారని, అంటూ ప్రసన్న కుమార్ రెడ్డి పై వ్యంగాస్త్రాలు విసిరారు. ఆక్వా రైతులు ఇందుకూరుపేట మండలంలో వరద సమయంలో తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం వచ్చిన వెంటనే కరెంట్ బిల్లులు ఒకటన్నర రూపాయి చేస్తామని, అలాగే గతంలో ఆక్వా రైతులుకు అమలు చేసిన సబ్సిడీలు అన్ని తిరిగి తీసుకొస్తామని తెలిపారు. అనంతరం కృష్ణాపురంలో మత్స్యకారులతో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి,



నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మత్స్యకారులు కోరిన కోరికలు కచ్చితంగా అమలు చేసే దిశగా పనిచేస్తానని తెలిపారు. కృష్ణాపురంలోని గ్రామస్తులు మొత్తం వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి మద్దతు తెలిపారు. ఇక్కడ ప్రతి అభివృద్ధి కార్యక్రమం మా తమ్ముడు దువ్వూరు కళ్యాణ్ రెడ్డితో కలిసి చేయిస్తానని మత్స్యకారులకు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమలలో మండల నాయకులు పొన్నబోయిన చెంచు కిషోర్ బాబు, మధు రెడ్డి,కృష్ణాపురం మత్స్యకారులు గ్రామ ప్రజలు, దేవి రెడ్డి రవీందర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, చేవూరు శ్రీనివాసుల రెడ్డి, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

# సూపర్ సిక్స్ తో పేదలకు ఎన్నో ప్రయోజనాలు

**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-**తెలుగుదేశం పార్టీతో పేదరికం ప్రయోజనాలు ఉన్నాయని వవ్వేరు బ్యాంకు మాజీ చైర్మెన్ ఎర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన ఆర్యవైశ్య సంఘం నాయకులతో అర్ కే రవితో కలిసి 11, 14 ,15 వార్డులలో తెలుగుదేశం అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గెలుపు కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేదల మేనిఫెస్టోను తీసుకువచ్చింది అన్నారు. మేనిఫెస్టో అందరికీ న్యాయం జరిగేలా చంద్రబాబు నాయుడు చర్యలు చేపట్టారు అన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పెద్దపీట వేశారన్నారు. సూపర్ సిక్స్ ద్వారా మహిళలకు యువతకు వృద్ధులకు అనేక ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. అమ్మ ఒడి గత ప్రభుత్వం లా చదువుకునే ప్రతి బిడ్డకు రూ.15 వేలు అందించడం జరుగుతుందన్నారు. పిజీ కోర్సులకు తీసివేసిన ఫీజు రీఎంబర్స్మెంట్ను చంద్రబాబు నాయుడు తిరిగి అందిస్తారు అన్నారు. వాలంటీర్లకు సైతం రూ. 10 వేలు అందించనున్నామన్నారు. సంపదను సృష్టించడం పేదలకు అందించడం



చంద్రబాబుకు తెలుసు అన్నారు. పారిశ్రామికంగా రాష్ట్రాన్ని ఉన్నత స్థితికి తీసుకువెళ్తారు అన్నారు. గ్రామాలలో రోడ్లు డ్రైనేజీ తాగునీరు మౌలిక వసతులపై టిడిపి దృష్టి సారిస్తామని తెలిపారు. కోవూరు నియోజకవర్గ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వాయుగుండ సుదీర్,చెంబేటి పంచలప్రసాద్,రాదాకృష్ణారెడ్డి, చెంబేటి రమణమ్మ,ఇమ్మిడిశెట్టి సుబ్బారావు,మాచవరం శ్రీనివాసులు,గాదంశెట్టి సురేష్,రామారావు,బాలయ్య,ఆలూరు శేషసాయి పాల్గొన్నారు

## రెండు బైకులు ఢీ ..ఒకరు మృతి ఒకరికి తీవ్ర గాయాలు

**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండల కేంద్రమైన ఏఎస్పేట గ్రామ సమీపంలోని బీరా పేరు వాగు వద్ద ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర రక్త గాయాలైనాయి ఈ మేరకు

మృతుని బంధువుల కథనం మేరకు ఆత్మకూరు నుంచి పనులు చూసుకొని స్వగ్రామమైన సంగం మండలం పెరమనకు ఏఎస్ పేట మీదుగా వెళుతున్న తుమ్మల శివ అనే యువకుడు ఫ్యాషన్ ప్రో బైక్ పై వెలుతుండగా హసనాపురం నుంచి ఏఎస్ పేటకు పల్సర్ బైక్ పై వెళుతున్న ఏ ఎస్ పేట ఎస్టీ కాలనీకి చెందిన జెసిపి ఆపరేటర్ మహేష్ బైకు బీరా పేరు వాగు సమీపంలో వేగంగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో పెరమనకు చెందిన శివ ప్రమాద స్థలంలోనే మృతి చెందారు. మహేష్ కు తీవ్ర గాయాలు కావడంతో ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సంఘటన విషయాన్ని తెలుసుకున్న చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి మృతదేహాన్ని పరిశీలించారు. విషయం తెలుసుకున్న మృతు ని బంధువులు సంఘటన స్థలానికి చేరుకున్నారు .కన్నీరు మున్నీరుగా విలపించారు. సమాచారం తెలుసుకున్న ఏఎస్పేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు నమోదు చేసి . పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకురుకు మృతదేహాన్ని తరలించారు

# "ఆనం" గెలుపు ఆత్మకూరు అభివృద్ధికి మలుపు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** తెలుగుదేశం అభ్యర్థి, ఆత్మకూరు అభివృద్ధిప్రదాత ఆనం రామనారాయణరెడ్డి గెలుపు ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి మలుపు అని తెలుగుదేశం నాయకుడు, నెల్లూరు మాజీ కార్పోరేటర్ ఆనం రంగమయూర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన శనివారం ఆత్మకూరు పట్టణంలోని 20వవార్డు పరిధిలో ముమ్మరంగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి, పట్టణ తెలుగుదేశం ప్రధానకార్యదర్శి పల్లవోలు జయాకర్‌ల ఆధ్వర్యంలో రంగమయూర్‌రెడ్డి ఇంటింటికెళ్ళి ప్రజలకు కరపత్రాలు అందజేసి అందరూ ఆనం రామనారాయణరెడ్డిని ఆశీర్వదించి ఓట్లేసి విజయం చేకూర్చాలని కోరారు. టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిలను అందరూ ఆశీర్వదించి సైకిల్‌గుర్తుపై ఓట్లేసి విజయం చేకూర్చాలని ఆయన కోరారు.ఆత్మకూరు నియోజకవర్గంలో గతంలో ఐదేళ్ళు ప్రాతినిధ్యం వహించిన రామనారాయణరెడ్డి అనూహ్యంగా 3600కోట్ల రూపాయలతో అనేకానేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని, ప్రగతిని పరుగులు తీయించారని, అనేక పాలనాపరమైన, విద్య,వైద్య సంస్థలు, వంతెనలు, రహదారులు ఏర్పాటు చేయించిన ఘనత రామనారాయణరెడ్డిదేనని , అనుభవజ్ఞుడు, ఆత్మకూరును అభివృద్ధిచేయాలన్న ఆకాంక్ష, సంకల్పం కలిగిన నేత, అన్నివర్గాల ప్రజలకు మెరుగైన సేవలందించాలన్న తపన, పట్టుదల కలిగిన నాయకుడు రామనారాయణరెడ్డి అని రంగమయూర్‌రెడ్డి పేర్కొన్నారు. గత పదేళ్ళుగా ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని, వైసిపి ప్రభుత్వం మాఫియాల రాజ్యంగా కొనసాగుతుందని, రాజధాని కూడా లేకుండా చేశారని ఆయన పేర్కొన్నారు. ఈతరుణంలో సమర్ధుడైననేత, నిరంతరం ప్రజలసేవలోనే ఉండే నాయకుడు రామనారాయణరెడ్డికి అందరూ ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించాలని రంగమయూర్‌రెడ్డి కోరారు. ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు నియోజకవర్గం అన్నిరంగాల్లో సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే రామనారాయణరెడ్డికి ఓట్లేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో సూరా భాస్కరరెడ్డి, పల్లవోలు జయాకర్, నాగులూరు ప్రసాద్, గుర్నాధం శ్రీనయ్య, ప్రసాద్, పలువురు నాయకులు, కార్యకర్తలు అభిమానులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి అభ్యర్ధులను గెలిపించండి -మేకపాటి మణిమంజరి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** వైసిపి ఎంపి అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డిలను గెలిపించాలంటూ మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి సతీమణి, విక్రమ్‌రెడ్డి తల్లి మేకపాటి మణిమంజరి శనివారం ఆత్మకూరులో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక వైసిపి నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలతో ఆమె స్థానిక చావడిసెంటర్‌నుండి మెయిన్‌బజారు, బిఎస్‌ఆర్‌సెంటర్, సోమశిలరోడ్డు సెంటర్‌లమీదుగా ఎల్‌ఆర్‌పల్లి సెంటర్ వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నివర్గాలకు అందిస్తున్న సంక్షేమఫలాలను గుర్తించాలని, మరింతగా ప్రయోజనం పొందాలంటే మళ్ళీ ఆయననే ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా విక్రమ్‌రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారని, ప్రభుత్వ నిధులేకాకుండా స్వంత నిధులు, దాతలనుండి సేకరించే నిధుల ద్వారా అభివృద్ధి చేయాలని, ప్రజల అవసరాలు తీర్చాలని, సమస్యలు పరిష్కరించాలని పట్టుదలగా సాగుతున్నారని మణిమంజరి పేర్కొన్నారు. ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి విక్రమ్‌రెడ్డిలను ఆదరించి ఓట్లేసి విజయం చేకూర్చాలని ఆమె ఇంటింటికి, దుకాణాలవద్ద ప్రజలకు కరపత్రాలిచ్చి విన్నవించారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, మార్కెట్‌కమిటీ మాజీ చైర్‌పర్సన్ అల్లారెడ్డి అనసూయమ్మ, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, మాజీ ఏఎంసి చైర్మెన్ ఇందూరు వెంకటరమణారెడ్డి, కౌన్సిలర్లు పుచ్చలపల్లి రాధిక, తుమ్మల త్రివేణి, గుడి సంధ్య, పొడమేకల పెంచలయ్యాయాదవ్, నౌషాద్‌బేగమ్, తిరుపతమ్మ, శివకోటారెడ్డి, వైసిపి నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, బత్తిన నారాయణరెడ్డి, వెంగళరెడ్డి, అంద్రా రాజశేఖర్‌రెడ్డి, చిల్లూరు వెంకటేశ్వర్లు, కోర్శిపాటి కిషోర్‌రెడ్డి, అబ్దుల్లా, జమీర్, కొండా వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అభ్యర్ధుల గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థులైన ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విజయం కోసం మండలంలోని జమ్మ వరం ఏ ఎస్ పేట తదితర గ్రామాల్లో విస్తృతంగా ఇంటింటా ప్రచారాన్ని టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు నిర్వహిస్తున్నారు బిజెపి జిల్లా నాయకులు కాలం బుజ్జి రెడ్డి ఆధ్వర్యంలో జమ్మవరం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పేట జమ్మవరం టిడిపి నాయకులు షేక్ జిలాని భాష డాక్టర్ షేక్ ఖాజా మియా బాబు నీలం గోవిందయ్య షఫీ నజీర్ యద్దాని అఫ్జల్ పైడి శ్రీనివాసులు నాయుడు, బీజేపీ మండల అధ్యక్షులు కల్లూరు చెంచులు రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మేకపాటి గౌతమ్ రెడ్డి సతీమణి మేకపాటి కీర్తి రెడ్డి రెండో రోజు ఎన్నికల ప్రచారం



**సంగం(మేజర్ న్యూస్):** సంగం లో దివంగత నేత మేకపాటి గౌతమ్ రెడ్డి సతీమణి మేకపాటి కీర్తి రెడ్డి రెండో రోజు ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది.ఈ సందర్భంగా ఆమెకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తూ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి లను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో జెడ్పీటీసీ రావుల లక్ష్మి,వైసీపీ నాయకులు రఘునాథ్ రెడ్డి ,రావుల ప్రసాద్ గౌడ్,శివాలయం చైర్మన్ రవీంద్ర బాబు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దుగ్గి అనీల్ ,వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు జనార్దన్ రెడ్డి ,పోలిశెట్టి ఆంజనేయులు,రామారావు పాల్గొన్నారు.

## సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించండి- ఎమ్మెల్యే. మేకపాటి



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** గత ఐదేళ్లుగా ప్రజలకు సంక్షేమ పాలను అందించామని తిరిగి రాబోయే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను గెలిపించి మళ్లీ సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి పేర్కొన్నారు శనివారం ఏఎస్పేట మండలంలోని చందలూరుపాడు చిన్నబిపురం పెద్దబ్బీపురం గ్రామాల్లో మేకపాటి విక్రం రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు నాయకులు మేకపాటికి ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష నేతలు ప్యాకేజీ రాజకీయాలు చేస్తున్నారని ప్రజలు మాత్రం తమ వెంట ఉన్నారని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ జెసిఎస్ మండల కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి ఎంపీపీ బోయిళ పద్మజా రెడ్డి మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని భాషా మండల నాయకులు సూర శ్రీనివాసులు రెడ్డి అల్లంపాటి కొండారెడ్డి కోటిరెడ్డి షేక్ షేరాజ్ అలీ ఇలియాజ్ షేక్ సంధాని వెంకటేశ్వర్లు రెడ్డి గూడ భాస్కర్ రెడ్డి ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అప్రజాస్వామ్యక పాలనకు చరమగీతం పాడండి-ఆనం రామనారాయణ రెడ్డి



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చిన ఆ ప్రజాస్వామ్యక జగన్ పాలనకు ఓటుతో చరమగీతం పాడాలని, దగా కోరుకు ఓటుతో చెంపపెట్టుగా బుద్ధి చెప్పాలని ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి అభివృద్ధిని శూన్యం చేసి జగన్ రాక్షస ఆనందాన్ని పొందారన్నారు. రైతు భరోసా పేరిట రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేశాడని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా మొండి చెయ్యి చూపించాడని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షురాలు మునగపాటి సునీత, బిజెపి సీనియర్ నాయకులు కర్నాటి ఆంజనేయులు రెడ్డి, మాజీ జిల్లా డిసిసిబి చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, మండల మాజీ మండల అధ్యక్షుడు మునగపాటి సుబ్బరాజు, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు నియోజకవర్గం

## ఆత్మకూరులో ముస్లిం మైనారిటీల ఆత్మీయ సమావేశం నేడే

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఈ నెల 5వ తేదీన, అనగా ఆదివారం ఉదయం 10.00 గంటలకు ఆత్మకూరులోని శ్రీధర్ గార్డెన్స్ లో ఆత్మకూరు నియోకవర్గ ముస్లిం మైనారిటీల ఆత్మీయ సమావేశం జరుగుతుందని టిడిపి నాయకులు పేర్కొన్నారు.ఈ సమావేశనీకి ముఖ్య అతిథిలుగా నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ , రాష్ట్ర పార్టీ పెద్దలు, శాసన మండలి సభ్యులు ఇక్బాల్ , నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , మాజీ మంత్రి వర్యులు, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి మరియు ఇతర రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి పెద్దలు పాల్గుంటారని తెలిపారు. కావున ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ ముస్లిం, మైనార్టీల నాయకులు, పెద్దలందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా వారు కోరారు.

## దళితులను దగా చేసిన వైసిపి ప్రభుత్వం




**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** అధికారమే పరమావధిగా 2019 ఎన్నికల సమయంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అబద్ధపుహామీలిస్తూ నునున్నాను, రాజశేఖర్‌బిడ్డను,మాటతప్పను అంటూ ప్రజల్ని మభ్యపెట్టి అధికారం పొందాక ప్రజలనమ్మకాన్ని వమ్ముచేశారని, దళితులకు సంబంధించి అనేక పధకాలు రద్దుచేసి దగా చేశారని సమతాసైనిక్‌దళ్ రాష్ట్ర అధ్యక్షుడు పాలేటి మహేశ్వరరావు తదితరులు తీవ్రంగా విమర్శించారు. వారు శనివారం ఆత్మకూరులోని రవితేజకళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రసంగించారు. సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్ళు అంటూ సిఎం గద్దెనెక్కిన జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అంధకారకూపంలోకి తోశారని, విలువలు, విశ్వసనీయత అని చెప్పి విధ్వంసపూరిత, కక్షపూరిత రాజకీయాలకు కేరాఫ్‌అడ్రస్‌గా నిలిచాడని వారు విమర్శించారు. ఎస్‌సిలు నామేనమామలు అంటూ వారికి తీరనిద్రోహం చేశారని, ముద్దులు, నెత్తిమీదచేతులు,దండాలు,దస్కాలతో ఒక్కసారి ప్లీజ్ అంటూ అధికారంలోకి వచ్చాడని, ఎస్‌సిలు ఏం పాపం చేశారోకానీ గుద్దులుమీదగుద్దులు, పిడిగుద్దులు మొదలుపెట్టాడని, ఏ ముఖ్యమంత్రి చేయనంతగా నష్టంచేశాడని వారు జగన్‌పై విమర్శలు చేశారు. దళితులమీద, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌మీద వందజన్మల పగ ఉన్నట్లుగా వ్యవహరిస్తూ దళితులకు సంబందించిన 27పధకాలను నిర్వీర్యంచేసి వారి సామాజిక, వైద్య,ఆర్థిక,రాజకీయ అభివృద్ధిని 50సంవత్సరాల వెనక్కులాకెళ్ళిన ముఖ్యమంత్రి జగన్ అని వారు పేర్కొన్నారు. అంబేద్కర్ విదేశీవిద్యాపథకం, బెస్ట్ అవాయిలబుల్‌స్కూల్స్‌పధకం, అంబేద్కర్‌స్టడీసర్కిల్, భూమికొనుగోలుపధకం, ఎస్‌సికార్పొరేషన్ రుణాలు, ఎస్‌సిసబ్‌ప్లాన్‌నిధులు దారిమళ్ళింపు, ఎస్‌సిలకు పరిశ్రమలకు ఇచ్చే ఎంఎస్‌ఎం పథకాలపై ఇచ్చే సబ్సిడి, కులాంతరవివాహాల ప్రోత్సాహాలపధకం, భవననిర్మాణకార్మికుల సంక్షేమపధకం తదితరాలను రద్దు చేసి దళితులను జగన్మోహన్‌రెడ్డి దగా చేశారని మహేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. ఈసమావేశంలో సమతాసైనిక్‌దళ్ రాష్ట్ర యువజనవిభాగం అధ్యక్షుడు జువాజి ఫణీంద్రకుమార్, నెల్లూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు బండి కిరణ్‌కుమార్, కోవూరు నియోజకవర్గ సమతీసైనిక్‌దళ్ ఉపాధ్యక్షుడు దుంపలహరి, నాయకులు బండిపాల్‌విట్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

ఆదివారం 05 మే 2024

# ఉదయగిరి నియోజకవర్గం

## స్వతంత్ర అభ్యర్థిని ఆదరించండి అభివృద్ధికి సహకరించండి



**వింజమూరు మేజర్ న్యూస్**ఉదయగిరి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా ఉన్నత విద్యావంతుడు నిస్వార్ధపరుడు సేవా తత్పరుడైన డాక్టర్ మూల వెంకటరమణారెడ్డిని ఆదరించి తమ ఆశీర్వాదాలు అందించే విజయానికి బాటలు వేయాలని ఆయన ఓటర్లను అభ్యర్థిస్తున్నారు

## కలిగిరి మండలంలో వైసీపీకి మరో షాక్..!



**వింజమూరు మేజర్ న్యూస్** కలిగిరి మండలంలో వైసీపీకి మరో షాక్ తగిలింది. కలిగిరి మండలం కావలి ముస్తాపురానికి చెందిన వైసిపి నాయకులు 100 కుటుంబాల వారు కలిగిరి మండల తెలుగుదేశం కన్వీనర్ బి వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మస్తాపురం సర్పంచ్ పి సుబ్బానాయుడు సారథ్యంలో ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. వారందరికీ కాకర్ల సురేష్ తెలుగుదేశం కండువాలు కప్పి సాధారంగా పార్టీలోనికి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసేవకులైన నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ కి మద్దతు ఇవ్వాలని తెలుగుదేశాన్ని గెలిపించాలని వైసీపీనివీడి తెలుగుదేశంల చేరినట్లు వారు తెలిపారు.

**వైసీపీనివీడి టిడిపిలో చేరిన వారు**

పి సుబ్బానాయుడు మాలే పార్టీ రమేష్ మాలే పాటీ కొండపు నాయుడు మద్దినేని వెంకటేశ్వర్లు గాలి కృష్ణయ్య అన్నం మాల్యాద్రి అన్నం మల్లికార్జున ఎం శ్రీకాంత్ బి శ్రీహరి ఆర్ వెంకయ్య ఈ సునీల్ పి రమేష్ పి సుబ్బానాయుడు బర్రె వెంకటయ్య సిహెచ్ చెన్నయ్య సిహెచ్ కంచయ్య బి వెంకయ్య కే మాలకొండయ్య బి పాపయ్య బి మోహన్ ఈ హర్ష బి ప్రవీణ్ బి వెంకయ్య సి ఓబులేష్ పి కొండయ్య గాలి రఘురామయ్య డి చెంచయ్య డి శ్రీను తదితరులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల ఎర్త్ వైర్లకు ట్యాంకర్లతో నీరు పట్టిన ట్రాన్స్కో అధికారులు



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు పంచాయతీ పరిధిలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఉన్న ప్రదేశాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ట్రాన్స్కో అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసిన ఎర్త్ వైర్లకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నారు ఎప్పుడైతే ఎర్త్ వైర్లకు నీరు అందకపోయినట్లయితే సరఫరా నిలిచిపోతుందని ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు ట్రాన్స్కో ఏ ఈ శ్రీనివాస్ తెలిపారు

## ఉపాధి హామీ కూలీలను కలిసి కాకర్ల సురేష్ కు ఓటేయాలని అభ్యర్థన



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు పంచాయతీ పరిధిలోని ఉపాధి హామీ పనులకు వెళ్లిన బీ.సీ. కాలనీ సుజాతనగర్, జై భీమ్ నగర్ వాసుల వద్దకు వింజమూరు మాజీ సొసైటీ అధ్యక్షులు జూపల్లి రాజారావు ముంతా శ్రీనివాసులు చేబ్రోలు వసంత కుమార్ నీలం పెరుమాల్ పప్పూరి వెంకటరత్నంభోజనపు ఆనంద్ గాలి శేషయ్య చవల చంద్ర అరికొండ సురేష్ పెద్దేటి కేశవరావు సాధం ప్రవీణ్ ఇతర యువ నాయకులతో కలిసి వెళ్లారు ఉపాధి హామీ కూలీలు చేస్తున్న పనులను పరిశీలించి మీ కష్టాలను తీర్చేందుకు యువ నాయకుడు మన ముందుకు వస్తున్నారని వారు అన్నారు

# రైతు బాంధవుడు నారా చంద్రబాబు నాయుడు

**జలదంకి( మేజర్ న్యూస్)**రైతు బాంధవుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని ఆయన హయాంలో రైతులకు తొమ్మిది గంటల విద్యుత్ ఇవ్వడమే కాకుండా, 90 శాతం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లను రైతు రథాల ద్వారా టాక్టర్లను ఇచ్చి మద్దతు ధర కల్పించి వ్యవసాయాన్ని పండగ చేసిన ఘనుడు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అని ఎన్డీఏ కూటమి ఉదయగిరి అసెంబ్లీ అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం ఆయన టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి జలదంకి మండలం గోపన్న పాలెం టెంకవారిపాలెం, నెహ్రూ నగర్ కాలనీ, కర్కొరివారి పాలెం, అప్పారావు తోట కమ్మపాలెం, కమ్మవారిపాలెం, చామదల పంచాయతీలలోని ఎస్సీ ఎస్టీ బీసీ కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. యువత భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, సమస్యలు తెలుసుకుంటూ కరపత్రాలు అందజేస్తూ ఓట్లను అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2019లో టిడిపి అధికారంలోకి వచ్చి ఉంటే పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యదని అమరావతిని పూర్తిచేసే వారిని తెలిపారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగాలు కల్పించే వారన్నారు. ముందుచూపు బాబు గారిది, కోడి కత్తి చెల్లెమ్మల ఎన్ని పోట్లు జగన్ గారివి అని తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లోని ప్రతి సమస్య పరిష్కారానికి కృషి నుచేస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి టీడీపీ హయాంలో మాత్రమే జరిగిందన్నారు. ఇల్లు, రోడ్లు, కాలువలు, తదితర అన్ని అభివృద్ధి పనులు చేసింది టీడీపీ ప్రభుత్వం మాత్రమే అని అన్నారు. మోడీ సహకారంతో రాష్ట్ర ప్రజల తలరాతలను చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మార్చనున్నారని, బంగారు భవిష్యత్ ను ఇవ్వనున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో దోచుకోవడం, దాచుకోవడం పైనే ఎమ్మెల్యే కు శ్రద్ద తప్ప, అభివృద్ధి చేయడంలో లేదన్నారు. రైతు వ్యతిరేక ప్రభుత్వం వైసిపి అని రాక్షస పాలనకు చరమగీతం పాడాలని కోరారు. మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని గెలిపిస్తే ఉదయగిరిఅంధకారం అవుతుందని, దోపిడీ, దౌర్జన్యాలు అధికమవుతాయని తెలిపారు. ఆయన దౌర్జన్యాలు, దోపిడీ లకు అడ్డుకట్ట వేయవలసిన అవసరం ప్రజలపై ఉందన్నారు. గెలవకమునుపే ఓటర్లను బెదిరిస్తున్నారని గెలిచిన తర్వాత వారి రౌడీయిజం ఎలాగ ఉంటుందో ప్రజల గమనించాలన్నారు. పొదుపు గ్రూపులను ప్రవేశపెట్టిన చంద్రబాబు మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి చేశాడని అన్నారు. అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు రావాలసిన అవసరం ఉందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగ యువతకు నెలకు రూ. 3000 నిరుద్యోగ భృతి అందిచడం జరుగుతుందన్నారు. స్కూల్కి వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15,000 అందిస్తారని, ప్రతి రైతుకు ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం ఇస్తారని, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ. 1,500 మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వృద్ధులు, వితంతువులకు నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే రూ.4 వేల పింఛను ఇస్తామన్నారు. పెంచిన పింఛన్లను ఏప్రిల్ నుంచి పరిశీలించి జూన్లో పెంచిన పింఛన్లను అందజేస్తామన్నారు. ఎమ్మెల్యేగా కాకర్ల సురేష్ అనే నన్ను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పులిగుంట మధుమోహన్ రెడ్డి చేవూరు జనార్దన్ రెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి, వంటేరు జయచంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మందపల్లి మాల్యాద్రి, నక్క మాధవ రావు, మారుబోయిన నారాయణ, వింత సుబ్బారెడ్డి ఒంగోలు మాలాద్రి, వింత చైతన్య, ముచ్చాల మధుసూదన్ రెడ్డి, కూర పాటి రామారావు, కంచర్ల వినోద్ నాయుడు, జి చిన్న బాబయ్య, గొట్టిపాటి మనోజ్, కుమార్, జే శివరామయ్య, మాజీ ఎంపీటీసీ పొంకు మాలాద్రి యాదవ్, యూనిట్ ఇంచార్జ్ మాదిరెడ్డి సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు తమ్మినేని మల్లికార్జున, గండు వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ దేవరాల వెంగయ్య, చెరుకూరి రామయ్య, బొచ్చు రమేష్, వార్డ్ నెంబర్ తమ్మినేని రాంబాబు, కే సురేష్, ఎం చెంచు నాయుడు, మాగంటి వెంగల నాయుడు, మాగంటి శ్రీనివాసులు, చేబ్రోలు కొండప నాయుడు, గాలం దుర్గాబాబు, వి వెంకటరామిరెడ్డి, ఓరుగంట సుధీర్, ఎం రమేష్, ఆర్ మహేష్ రావు, గంట అశోక్, కుంకు వెంకటేశ్వర్లు, గంట సుబ్బానాయుడు, కుంకు ప్రకాష్, పులివర్తి సుధాకర్ నాయుడు, గోసు ప్రసాద్, గొట్టిపాటి మాధవరావు వర్దినేని బాలకృష్ణ, మునగాల వెంకటేశ్వర్ రెడ్డి, మునగాల తిరుమలరెడ్డి, చెన్నపు రెడ్డి, మహాదేవరెడ్డి, దేవరపల్లి అయ్యపు రెడ్డి, చిన్న కోటారెడ్డి సన్నపురెడ్డి బ్రహ్మారెడ్డి, భోగి రెడ్డి హరినాథ్ రెడ్డి ఇర్ల అంజయ్య ఉప్పు వెంకటేశ్వర్లు డి మధు, ఎన్టీఆర్ యూత్ ఎమ్మార్పీఎస్ అనుబంధ నాయకులు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి -సోము అనిల్ కుమార్ రెడ్డి



**దుత్తలూరు (మేజర్ న్యూస్ )** కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, గ్రామాలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని ఉదయగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సోము. అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం దుత్తలూరు మండలం లోని ఎస్. సి. కాలనీ, బి. సి. కాలనీ,లక్ష్మి పురం , గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హోదా, విభజన హామీలు నెరవేస్తోందని తెలిపారు. ఎస్. సి., ఎస్. టి. సబ్ ప్లాన్ నిధులను వైస్సార్సీపీ పార్టీ నిర్వీర్యం చేసిందన్నారు.వై ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రావాలన్నారు. ప్రత్యేక హోదా వస్తే పరిశ్రమలు వస్తాయని, అప్పుడే నిరుద్యోగ సమస్య తొలిగి పోతుందన్నారు. తనను గెలిపిస్తే ఉదయగిరి నియోజకవర్గం లోని ప్రజల యొక్క అన్నీ సమస్యలను తీరుస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని ఆయన గుర్తు చేశారు. విద్యా, వైద్యం, త్రాగు నీరు సమస్యలపై ప్రత్యేక ద్రుష్టి పెడతానన్నారు.మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తు పై వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జ్యోతి పొన్నంబలం, రాజగోపాల్ రెడ్డి, జగదీశ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గున్నారు.

## జగన్ ప్రభుత్వంలో బీసీ ఎస్టీ ఎస్సీలకు అన్యాయం




**వింజమూరు మేజర్ న్యూస్** జగన్ ప్రభుత్వంలో బీసీ ఎస్సీ ఎస్టీలకు అన్యాయం జరిగిందనిఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గాలకు న్యాయం చేయాలని ఉద్దేశంతో వచ్చామని హైకోర్టు అడ్వకేట్ , సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులుపాలేటి మహేశ్వరరావు అన్నారు. వింజమూరు పట్టణంలోని ఎస్వీ కన్వెన్షన్ హాలులో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ అధికారంలోకి రాగానే ఎస్సీ ఎస్టీ, బీసీలను ఎలా అణచివేశారు,వారిపై దాడులు, అత్యాచారాలు జరిగాయో తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షుడు ఫణీంద్ర కుమార్, జిల్లా యువజన అధ్యక్షుడు బండి కిరణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి రొంపిచర్ల నాగేశ్వరరావు నాయకులు దుంపల హరీష్, బండి పాల్వేట్ టి, విక్రమ్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన వేలమూరి శివ శేఖర్ రెడ్డి



**జలదంకి మే 4 మేజర్ న్యూస్ :-** జలదంకి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పిసిసి మెంబెర్ వేలమూరి శివ శేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. శనివారం జలదంకి లో ఆయన మాట్లాడుతూ కావలి మాజీ ఎమ్మెల్యే కలికి యానాదిరెడ్డి శిష్యుడుగా 30 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ విజయం కోసం శ్రమించానని తెలిపారు. తన వ్యక్తిగత కారణాలతో పార్టీకి సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పేదలు మైనార్టీ పక్షపాతి జగన్.



**ఉదయగిరి మేజర్ న్యూస్** జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉదయ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం టింకర్ బాబు ఆధ్వర్యంలో పట్టణంలో సినిమాహాల్, మంగళికట్ట యాదవ బజారు శ్రీనగర్ కాలనీ లోవైసిపి ఇంటింటి ప్రచారం జోరందుకుంది లో ప్రచారం నిర్వహించారు వైసీపీ ప్రచారం జోరు అందుకుంది ఈ కార్యక్రమంలో బాబు రఫీ తదితరులు పాల్గొన్నారు

## జగనన్న హామీ ఇస్తే అమలు చేస్తాడు అంతే. మేకపాటి అభినవరెడ్డి

**ఉదయగిరి మేజర్ న్యూస్** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు మాట ఇస్తే తూచా తప్పకుండా అమలు చేస్తార ని ఉదయగిరి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనాయకులు మేకపాటి అభినవ్ రెడ్డి పేర్కొన్నారు ఆయన శనివారం మండల పరిధి లోని అర్లపాడియా కృష్ణం పల్లి ఎన్నికల ప్రచారం లో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం మేనిఫెస్టో అన్ని వర్గాల వారికి ఆమోదయోగ్యంగా ఉందన్నారు పేదల జీవితాల్లో వెలుగును నింపి అభివృద్ధి సంక్షేమ పథకాలను మేనిఫెస్టోలో పొందుపరిచారు అన్నారు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు ా ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గానుగపెంట ఓబుల్ రెడ్డి నాయకులు మూలే వినయ్ రెడ్డి అక్కి భాస్కర్ రెడ్డి ముట్టుకుంది తిరుపతి రెడ్డి భాస్కర్ రెడ్డి వీరారెడ్డి వీర శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# కావలి నియోజకవర్గం

## 38వ వార్డులో వాలంటీర్ తో సహా వైసీపీ నేతలు టీడీపీ లో చేరిక




**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణ 38వ వార్డు వైకుంఠపురంకు చెందిన వాలంటీర్ మరియు పలువురు వైసీపీ నాయకులు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి టీడీపీ కార్యాలయంలో శనివారం 38వ వార్డు నాయకులు బెజవాడ రవీంద్ర , బెజవాడ ప్రసన్న కుమార్, వల్లెపు కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వాలంటీర్ పల్లపు జయశ్రీ, వైసీపీ నేతలు పల్లపు ప్రభాకర్, పల్లపు శివకృష్ణ,పల్లపు సరిత, తన్నీరు మాల్యాద్రి, తన్నీరు కోటేశ్వరమ్మ, కుంచల ప్రవళిక, మల్లి కోటేశ్వరి తదితరులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి వారికి టీడీపీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు. నాయకుల వరుస చేరికలతో కావలి నియోజకవర్గంలో టీడీపీ భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని ప్రజలు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ నాయకులు ఇంటూరి భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నుండి వైసీపీలోకి చేరిన కార్యకర్తలు.

**పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే రామిరెడ్డి**

**పార్టీ కండువాలు కప్పి వైఎస్ఆర్ సీపీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే రామిరెడ్డి.**



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో శనివారం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నివాసములు టిడిపిలో నుండి వైసీపీలోకి చేరిన కార్యకర్తలను ఎమ్మెల్యేప్రతాప్ కుమార్ రెడ్డి, కుమారుడు బాల సాకేత్ రెడ్డి , అల్లుడు అఖిలేష్ రెడ్డి. సమక్షంలో పార్టీ వైసిపి కండువాప్పి సాదరంగా ఆహ్వానించారు.కావలి మున్సిపాల్టీ వైకుంటపురం, జనతా పేట ప్రాంతాలైన 31,35,36,38, వార్డుల ఇన్చార్జిలు ప్రభాకర్ నాయుడు, గుడ్లూరు మాలాద్రి,ఏగూరి చిన్న పుల్లయ్య,ఆధ్వర్యంలో పోనక గోపాల్ రెడ్డి, పోనక హరి రెడ్డి, పోనక మస్తాన్ రెడ్డి,బాబు,ఆనంద్, మనోహర్, గుడ్డేటి మాలాద్రి, మన్నేపల్లి బాలాజీ,కొత్తకోట ఏడుకొండలు, బండి దుర్గాప్రసాద్, మేడబల్లి రమణయ్య,కమలాకర్, ఎం జి పాండు, తదితరులు వైఎస్ఆర్సిపిలో చేరారు.ఈ కార్యక్రమంలో కుందుర్తి శ్రీనివాసులు,ఈతముక్కల మురళి రెడ్డి ,లిడ్ క్యాప్ డైరక్టర్ పరసు మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## మన్నవ ఆధ్వర్యంలో 16వ వార్డులు ప్రజల హర్షద్వానాల మధ్య విస్తృత ప్రచారం.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో 16 వార్డులు నాలుగువ క్లస్టర్ ఇంచార్జ మరియు నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర ఆధ్వర్యంలో బూత్ కన్వీనర్లు కమ్మిశెట్టి రమణయ్య నేలపాటి మాల్యాద్రి, కోఆర్డినేటర్ మస్తాన్ నాయకత్వంలో శనివారం విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు.వార్డు ప్రజలు హర్షద్వానాల మధ్య ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెడుతున్న సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించి తెలుగుదేశం పార్టీకి ఓటేయాలని కోరారు. అనంతరం మన్నవ రవిచంద్ర మాట్లాడుతూ, రాష్ట్రంలో రాక్షస పాలన పారద్రోలి రామరాజ్యాన్ని తీసుకురావాలని, రాష్ట్ర రాజకీయాల్లో ప్రజలు మార్పును కోరుతున్నారని, అలాగే నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎన్ డి ఏ ఉమ్మడి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కావలిలో కాంగ్రెస్ పార్టీ ఊపందుకున్న ప్రచారం.





**- పొదలకూరికళ్యాణ్**

**కావలి మేజర్ న్యూస్:** 2024 జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో భాగం కావలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదలకూరికళ్యాణ్ ప్రచారంరోజురోజుకు సముద్రంలో ఇసుక రేణువుల వలె ప్రజలు తరలి రావడం, గ్రామాలలో ప్రజలు పోటేత్తుతున్నారు. కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గ అభ్యర్థి కళ్యాణ్ ఏ గ్రామానికి వెళ్లినా కూడా బి. సి.లు, దళితులు, మైనారిటీ వర్గాల వారితో పాటు మిగిలిన కులాలు వారు కూడా కళ్యాణ్ హారతులతో కి బ్రహ్మరథం పడుతూ, పూల వర్షం కురిపిస్తున్నారు. జై కాంగ్రెస్, జై కళ్యాణ్, జై షర్మిల, అంటూ నినాదాలు చేస్తూ కేరింతలు కొడుతూ గ్రామాలలో ఎన్నికల ప్రచారం ఒక రేంజ్ లో ప్రజలు మద్దతు పలుకుతున్నారు. శనివారం కావలి రూరల్ మండలం లోని తుమ్మల పెంట, కొత్త సత్రం, పెద్ద రాముని పాలెం గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పొదలకూరి కళ్యాణ్ మేజర్ న్యూస్ ప్రతినిధి తోమాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించుకొంటే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా వస్తోందన్నారు.ప్రతి పేదవాడికి ఇల్లు, దున్నేవాడిదే భూమి, చట్ట సభల్లో మహిళలకు పురుషులతో సమానంగా అన్నీ హక్కులను కలిపిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ముందు చూపు తో దేశం కోసం చేసిన అనేక సంస్కరణ లు నేటికీ ఫలితాన్ని ఇస్తుందన్నారు. దివంగత నేత వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో ఉన్నప్పుడు ఆరోగ్య శ్రీ,108, ఫీజు రియంబర్స్ మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను అందించారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే రైతు రుణమాఫీ రెండు లక్షలు, ప్రత్యేక హెూదా 10సంవత్సరాలు గ్యారంటీ, ఇల్లు లేని వారికి 5లక్షలతో ఇల్లు, ఉచిత విద్య, వితంతువు లకు 4000రూపాయలు పెన్షన్, వికలాంగులకు 6000రూపాయలు పెన్షన్, ఉపాధి హామీ కూలీకి రోజుకు 400రూపాయలు,మొదటి సంవత్సరం కేంద్రం ద్వారా 30 లక్షలు, రాష్ట్రము ద్వారా 2.25లక్షల ఉద్యోగాలు, రైతు పెట్టుబడి మీద 50%లాభం తో మద్దతు ధర లను కలిపిస్తూ హామీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా పరిశ్రమలు పెట్టే వారికి రాయితీ లు ఇస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలలో 90శాతం నిధులను గ్రాంట్లు గా,10శాతం నిధులను ప్రత్యేక హెూదా కలిగిన రాష్టాలకు రుణం గా ఇస్తామన్నారు.ఇందిరా గాంధీ పేదలపాలిట పెన్నిధి అన్నారు. దేశం లో నెలకొన్న అసమానతలను తొలిగించేందుకు ఇందిరా గాంధీ చేసిన కృషి ఎనలేనిదన్నారు.ప్రస్తుతం రాష్ట్రము లో జరిగే అవినీతి, అక్రమాలకు ఇక తావు ఉండదన్నారు.ఇసుకమట్టి మాఫియాలకు అడ్డుకట్ట వేస్తామన్నారు . ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రివర్స్ టెండర్ జగన్ కి రివర్స్ గిఫ్ట్ ఇవ్వనున్న ఉపాధ్యాయ ఉద్యోగులు.

**రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానీ సాగనంపండి**

**వైసీపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తిన: వంటేరు**

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణములో శనివారం మాజీ శాసనసభ్యులు ఒంటేరు వేణుగోపాల్ రెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ కు ఒక విజ్ఞప్తి చేశారు.వంటేరు మాట్లాడుతూ, రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలలో జగన్మోహన్ రెడ్డి చేసిన పరిపాలన ఎలా ఉంది అనేదానికి ప్రభుత్వ ఉద్యోగులను పెట్టిన ఇబ్బందులు ఒక్కసారి జ్ఞాపకం చేసుకోమని ఆయన పత్రికా ముఖంగా ఉపాధ్యాయ ,ఉద్యోగ వ్యాపారస్తులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు 43% ఫిట్మెంట్ ఇచ్చిన రోజులు ఉన్నాయి. అయితే వైసిపి ప్రభుత్వంలో ఈ ఐదు సంవత్సరాల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులకు నెలనెలా జీతమే సక్రమంగా ఇవ్వకుండా వారు కుమారుల, కుమార్తెల పెళ్లిళ్లకు దాచిపెట్టుకున్న నగదుకూడా వారి కుమార్తెల, కుమారుల పెండ్లికు అప్లై చేసుకుంటే ఇవ్వకుండా, ఏ విధంగా ఇబ్బందులు పడ్డారు ఈ ప్రభుత్వంలో ఈ ఐదు సంవత్సరాల్లో చూసాం. ప్రభుత్వ ఉద్యోగులకు నెల నెల జీతం కూడా సక్రమంగా ఇవ్వకుండా చదువు చెప్పి విద్యావంతులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులను మద్యం షాపుల దగ్గర క్యూని నిలబెట్టడం కోసం ఏర్పాటు చేయడం ఎంత ఘోరమో.. ప్రభుత్వసిబ్బంది ఒక్కసారి ఉపాధ్యాయులు ప్రభుత్వ ఉద్యోగులు ఆలోచించాలని కోరారు. అంతేకాకుండా ఆదివారంనుండి ఉద్యోగ, ఉపాధ్యాయులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరుగుతుందని, మేధావులు, ఉపాధ్యాయ, ఉద్యోగులు ఆలోచించి ఈ ప్రభుత్వానికి వైసీపీ ప్రభుత్వానికి తగిన రీతిలో గుణపాఠం చెప్పాలని వారు కోరారు. అంతేకాకుండా ఐదు సంవత్సరాల్లో 27% ఫిట్ మెంట్ ఉన్న ఉద్యోగులకు



దాన్ని రివర్స్ చేసి 23% కు తీసుకువచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి వారు తెలిపారు. ఏది ఏమైనాప్పటికీ మేధావులైన ఉపాధ్యాయులు మరియు ప్రభుత్వ ఉద్యోగులు అంగన్వాడి టీచర్స్ ప్రతి ఒక్కరు కూడా ఆలోచించి ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆయన పాత్రికేయులకు తెలిపారు. అంతేకాకుండా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో ప్రభుత్వ ఉద్యోగస్తులకు ప్రతి నెల ఒకటో తేదీన జీతాన్ని అందించే విధంగా తన మేనిఫెస్టోలోఉందని, కాబట్టి కావలి నియోజక వర్గ ఎన్ డి ఏ ఉమ్మడి అభ్యర్థి విద్యావేత్త, పారిశ్రామికవేత్త కావ్య కృష్ణారెడ్డిని అంతేకాకుండా నెల్లూరు ఎంపీగా మేధావి, విద్యావంతులైన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అలాగే రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని, బాబు వస్తే జాబులు వస్తాయని ఒక నమ్మకంతో యువత ఎదురుచూస్తుందని, ఏది ఏమైనప్పటికీ రాష్ట్రంలో ప్రజలు వైసిపి ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోయారని, మార్పును కోరుకుంటున్నారని, తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజార్టీతో వారిని గెలిపించాలని ఒంటేరు వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ కుట్టబోయిన రాజారావు బిజెపి పట్టణ అధ్యక్షులు పుట్టుపోయిన బ్రహ్మానందం, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీద ,కావ్యాల టిడిపి ప్రచార హెూరులో "కుదేలైన" వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.

**రాష్ట్రంలో రాబోయేది తెలుగుదేశంపార్టీ బీఆర్ సి , కావ్య**



**కావలి మేజర్ న్యూస్:** కావలి నియోజకవర్గం లో రోజురోజుకు తెలుగుదేశం పార్టీ పై ప్రజాఆదరణ పెరుగుతుంది. రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో కావలి నియోజకవర్గం లో శనివారం బీద రవిచంద్ర, కావ్య కృష్ణారెడ్డి ఇద్దరు కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ప్రజలకు తెలుగుదేశం పార్టీ కల్పిస్తున్న సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ, ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో ఐదు సంవత్సరములు ప్రజలను, ఉద్యోగులను, పెన్షనర్ని ప్రతి,ఒక్కరిని వదలకుండా ఎన్ని విధాలుగా ఇబ్బంది పెట్టారో ప్రజలకు వివరిస్తూ, దాచుకోవడం, దోచుకోవడం తప్ప అభివృద్ధి అనేది శూన్యమని ,రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవిస్తున్నాయి. నియోజకవర్గంలో రాముడు, కృష్ణుడిగా ఏకమై కావలి నియోజక వర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపించుటకు ప్రముఖ పారిశ్రామిక వేత్త ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన ఎన్ డి ఏ ఉమ్మడిటీడీపీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిని మరియు నెల్లూరు ఎంపీ విద్యావేత్త, పారిశ్రామికవేత్త, మేధావి అయిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, వారి ఇరువురు కలిసి చేస్తున్న ప్రచారం బాగా ఊపొందుకుంది ప్రజల్లో జోష్ నింపింది. ప్రజలు రోజురోజుకీ కావలి పట్టణము, నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీపై ఎక్కువ ప్రేమ అభిమానాలు చూపుతున్నారని, గత ఐదు సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం లో అనుభవించిన హింసకి నిదర్శనమని తెలిపారు. ఏది ఏమైనాప్పటికీ కావలి నియోజకవర్గం లో వీరి ప్రచారహెూరుతో వైయస్సార్సిపి పార్టీకి ఓడిపోతామన్న భయం, ఆందోళన మొదలైందని చెప్పుకోవచ్చు. వైసీపీ పార్టీ ప్రచారంలో జనాలు లేక వెలసిపోవడమే దీనికి కారణం.

## ప్రళయ కావేరి వేణుగోపాల్ ఆధ్వర్యంలో పసుపులేటి కి ప్రచారం




**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్వతంత్ర అభ్యర్థి అయిన పీఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పసుపులేటి సుధాకర్ మనసున్న మంచి వ్యక్తి అని సహృదయుడు కావలి నియోజకవర్గంలోని కి కావలి నియోజకవర్గం అభివృద్ధి చేయగల సత్తా ఉన్న వ్యక్తి అని కావలి పట్టణంలో మున్సిపల్ వార్డు 27 ఇన్చార్జి ప్రళయ కావేరి వేణుగోపాల్ తెలిపారు. శనివారం ప్రచారంలో భాగంగా ప్రతి షాపుకి ప్రతి గృహానికి వెళ్లి పసుపులేటి సుధాకర్ ని గెలిపించుకుంటే కావలి నియోజకవర్గం ఏ విధంగా అభివృద్ధి చేయగలరో గతంలో కరోనా కష్టకాలంలో ఆయన ప్రజలకు చేసిన సేవను, కావలి గ్రామీణ ప్రాంతాలలో మండలాల్లో, మంచినీటి దాతగా ఎంతోమంది ప్రమాద స్థితిలో ఉన్నప్పుడు ఆర్థిక సహాయాన్ని అందించిన వ్యక్తి అని వారు ఈ సందర్భంగా తెలిపారు.

# సర్వేపల్లి నియోజకవర్గం

## అదాని కృష్ణపట్నం పోర్టుకు ప్రతిష్టాత్మకమైన అవార్డు.




ముత్తుకూరు మే 4( మేజర్ న్యూస్)అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ 16వ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ సదరన్ రీజియన్ 5%వా% ప్రాసెస్ మెచ్యూరిటీ ఎక్సలెన్స్ అవార్డు శనివారం చెన్నైలో 2023-24 అందుకుంది. ఎంపికచేసిన పరిశ్రమలకు అవార్డులను అందజేసేందుకు చెన్నైలో సి ఐ ఐ ఏర్పాటు చేసిన కార్యక్రమం లో %జునూ ాూ+వీ% వేణుగోపాల రెడ్డితో పాటు మధుసూధన్, నాగార్జున మరియు రేవతి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జి జె రావు మాట్లాడుతూ వ్యర్థాలను తగ్గించడం మరియు సామర్థ్యాన్ని పెంచడం ద్వారా ఉత్పాదక వ్యవస్థను రూపొందించడానికి మరియు నిర్వహించడానికి ఐదు దశల పద్దతిని విజయవంతంగా ఆదాని కృష్ణపట్నం పోర్టు అమలు చేసినందుకు అదాని కృష్ణపట్నం పోర్టుకు ఈ అవార్డు లభించడం హర్షనీయమన్నారు . భద్రత విషయంలో కూడ గతంలో ఆదాని కృష్ణపట్నం పోర్టుకు %జ××% అవార్డు లభించిన విషయం ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదాని కృష్ణపట్నం పోర్టు పర్యావరణ పరిరక్షణ భద్రతకు పెద్దపీట వేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అవార్డు రావడం పట్ల మరింత బాధ్యత పెరిగిందన్నారు.

## కమలం గుర్తుకు ఓటేయండి.... దేశ సమగ్రతకు తోడ్పడండి.



ముత్తుకూరు మే 4( మేజర్ న్యూస్) కమలం గుర్తుకు ఓటెయ్యండి దేశ సమగ్రతకు తోడ్పడండి అంటూ భారతీయ జనతా పార్టీ నాయకులు ముత్తుకూరు మండల కేంద్రంలో బీసీ కాలనీలో ఎన్నికల ప్రచారం చేశారు. శనివారం రాత్రి ఆ పార్టీ అధ్యక్షుడు వేళ్ళపాలెం సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ప్రచారం సాగింది. పార్టీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం రెడ్డి, మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. తిరుపతి పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వరప్రసాద రావును గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. అదేవిధంగా సర్వేపల్లి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని గెలిపించాలంటూ ఓట్లు వేయాలంటూ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రధాన సమస్యలన్నీ నేను గెలిచిన వెంటనే పరిశీలిస్తాను..మాజీ మంత్రి సోమిరెడ్డి..



పొదలకూరు మేజర్ న్యూస్..ప్రధాన సమస్యలన్నీ నేను గెలిచిన వెంటనే పరిశీలిస్తాను మాజీ మంత్రి, సర్వేపల్లి టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. పొదలకూరు మండలంలోని ఆనాటి కండ్రిక, వరదాపురం,విరువూరు, నల్లపాలెం, సూరాయపాలెం, తాటిపర్తి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.సర్వేపల్లిలో కాకాణి చేసిన అవినీతి అంతాఇంతా కాదన్నారు.అక్రమ మైనింగ్ లో దొరికినకాడికి దోచేశారని అన్నారు. వరదాపురంలో అక్రమ మైనింగ్ లో వచ్చిన డబ్బుతో సర్వేపల్లి ప్రజలందరికి పంచిన ఇంకా ఉంటాయన్నారు.జగన్ రాష్ట్రాన్ని హెూల్ సేల్ గా కాకాణి సర్వేపల్లిని రిటైల్ గా అమ్మేశారని దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తలచీరు మస్తాన్ బాబు,యద్దల అజయ్, హనుమారెడ్డి,పల్లారపు కృష్ణ,కండే మస్తానయ్య, పి.పి.ఎన్ ప్రసాధ జమీర్,ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## నారికేళ్ళపల్లిలో వైకాపా ప్రచారం.



ముత్తుకూరు మే 4( మేజర్ న్యూస్)నారికేళ్ళపల్లి గ్రామపంచాయతీలో శనివారం సాయంత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ కాకాణిగోవర్ధన్ రెడ్డిని గెలిపించాలంటూ ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలంటే వైసీపీ నాయకులు కోరారు. స్థానిక సర్పంచ్ అత్తిపాటి కృష్ణవేణి నేతృత్వంలో ఎన్నికల ప్రచారం జరిగింది. స్థానిక వైసీపీ నాయకులు అత్తిపాటి భాస్కర్,ఉపసర్పంచ్ కరుణాకర్ , మాజీ సర్పంచ్ బల్లెం వెంకట రమణయ్య, నాయకులు కాటంరెడ్డి వసంత కుమార్ రెడ్డి, హరిబాబు, ఆలపాకవెంకటరమణయ్య , సీతారామయ్య, మధు, మురళి, అంకయ్య, మహిళా నాయకురాలు లతారెడ్డి ,పార్టీ కార్యకర్తలు మహిళలు హాజరయ్యారు. సర్వేపల్లి నియోజకవర్గంలో వైసిపి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పంచాయతీలో భారీ మెజార్టీ తీసుకొస్తామని నాయకులు సందర్భంగా పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల పరిపాలనలో మంచి చేసినాము తప్ప చెడు చేయలేదని ప్రజలు గుర్తించి ఓట్లు వేయాలన్నారు. ప్రతి ఇంటిలో వైసిపి పట్ల ఆదరణ చెబుతున్నారని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి చెందాలంటే ఎన్డిఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి... బిజెపి నేతలు



పొదలకూరు మేజర్ న్యూస్..మండలంలో రెండవ రోజు ఎమ్మార్వో కాలనీలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశం, రాష్ట్రం, అభివృద్ధి చెందాలంటే ఎన్డీఏ కూటమి అభ్యర్థులు తెలుగుదేశం పార్టీ సర్వేపల్లి నియోజకవర్గం అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి సైకిల్ గుర్తుకు, భారతీయ జనతా పార్టీ తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి వెలగపూడి. వరప్రసాద్ కు కమలం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చింతగింజల. సుబ్రహ్మణ్యం, బిజెపి మండల ఉపాధ్యక్షులు రాచపూటి. ధనుంజయరావు. బీజేవైఎం నాయకుడు ప్రశాంత్, బిజెపి నాయకులు శ్రీహరి, బల్లి. పిచ్చయ్య,లు పాల్గొన్నారు

## ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఆర్యవైశ్యులు



పొదలకూరు మేజర్ న్యూస్..పట్టణం ఆర్యవైశ్యులు ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్, మరియు పొదలకూరు మండల ఆర్యవైశ్య నాయకులు సర్వేపల్లి నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి, సోమిరెడ్డి. చంద్రమోహన్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి వెలగపూడి. వరప్రసాద్, కోసం పట్టణంలోని ఆర్యవైశ్యులు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో బిజెపి పార్టీ, తెలుగుదేశం పార్టీ, అధికారంలో వున్నప్పుడు అనేక అభివృద్ధి జరిగ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో అమర్తలూరు. చెంచయ్య, అకులూరు. విజయ్ కుమార్, పొట్టి. సుధాకర్, పిన్నెల్లి. ప్రభాకర్, గుర్రం. మీరా మధు, పెసల. వెంకటేశ్వర్లు, రాము, బ్రహ్మయ్య, సతీష్, పువ్వాడి. గిరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## Format C-1

## Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011
(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

**Name and address of candidate** : Sri Kakani Govardhan Reddy, House No:1-23, Thoderu Village, Thoderu Gram Panchayat, Podalakur Mandal, SPS Nellore District.

**Name of political party** : YSR Congress Party

**Name of Election** : Election to Andhra Pradesh Legislative Assembley- 2024

***Name of Constituency** : 119 - SURVEPALLI ASSEMBLY CONSTITUENCY

I, Kakani Govardhan Reddy a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| Sl. No. | Pending Criminal Cases | | | Details about cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of Court | Case No. and status of case | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed |
| 1 | Hon'ble Judge, Special Court, Vijayawada | C.C. No. 24 of 2020<br>No FIR was filed as it is a private case | Sec. 500 of IPC<br>**Description:** Defamation Case (Private Case) | NIL | NIL |
| 2 | Hon'ble Judge, Special Court, Vijayawada | CC No.3361/19 | Sec 120B, 468,469,471 and 506 of The Indian Penal Code 1860<br>Sec 65 and 71 of The I.T.Act<br>**Description:** Fake Documents | NIL | NIL |
| 3 | Hon'ble Judge, Special Court, Vijayawada | C.C. No.69 of 2018<br>Charge Sheet Filed | Sec 143,188,341 and 149 of The IPC 1860<br>**Description:** Unlawful Assembly | NIL | NIL |
| 4 | Hon'ble 2nd Additional Judicial Magistrate of First Class Court, Nellore | C.C.No.59 of 2017<br>Charge Sheet Filed | Sec 34 (a), 37 (A) and 37 (3) of The AP Excise Act, 1968<br>Sec 420, 487 and 120(B) of The IPC 1860<br>**Description:** Spurious Liquor | NIL | NIL |
| 5 | Hon'ble 2nd Additional Judicial Magistrate of First Class Court, Nellore | C.C.No.58 of 2017<br>Charge Sheet Filed | Sec 34 (a), 37 (A) and 37 (3) of The AP Excise Act, 1968<br>Sec 420, 487 and 120(B) of The IPC 1860<br>**Description:** Spurious Liquor | NIL | NIL |
| 6 | Hon'ble 2nd Additional Judicial Magistrate of First Class Court, Nellore | C.C.No.57 of 2017<br>Charge Sheet Filed | Sec 34 (a), 37 (A) and 37 (3) of The AP Excise Act, 1968<br>Sec 420, 487 and 120(B) of The IPC 1860<br>**Description:** Spurious Liquor | NIL | NIL |
| 7 | Hon'ble 2nd Additional Judicial Magistrate of First Class Court, Nellore | C.C.No.56 of 2017<br>Charge Sheet Filed | Sec 34 (a), 37 (A) and 37 (3) of The AP Excise Act, 1968<br>Sec 420, 487 and 120(B) of The IPC 1860<br>**Description:** Spurious Liquor | NIL | NIL |

Sd/- (Kakani Govardhan Reddy)
119 - SURVEPALLI ASSEMBLY CONSTITUENCY

# నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

- ఈనెల 7వ తేదీ వరకు ఓటింగ్ కు అవకాశం
- ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్

**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్ )**భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల విధుల్లో ఉండే ప్రభుత్వ ఉద్యోగులందరూ వారి నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన ఫెసిటిలేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ల ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. హరినారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకోవడానికి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఫెసిటిలేషన్ సెంటర్లను ఏర్పాటు చేసామన్నారు. ఈనెల 5వతేదీ నుండి 7వతేదీ వరకు ఉదయం7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సర్వీస్ ఓటర్లు ఈ సెంటర్లల్లో పోస్టల్ బ్యాలెట్ ల ద్వారా అసెంబ్లీ, పార్లమెంటుకు తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చు అన్నారు. కందుకూరు నియోజకవర్గానికి సంబంధించి ఓ.వి రోడ్ లోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్లో , కావలి జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో , ఆత్మకూరులో పాలిటెక్నిక్ కాలేజీలో, కోవూరులో పి.ఆర్.ఎన్ జడ్పి బాలికల హైస్కూల్లో, ఉదయగిరిలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలో , నెల్లూరు సిటీకి సంబంధించి డీ.కే . డబ్ల్యూ కాలేజీలో , నెల్లూరు రూరల్ కు సంబంధించి వి.ఆర్. లా కాలేజీలో, సర్వేపల్లి కి సంబంధించి క్యాబా ఇంజనీరింగ్ కాలేజీలో ఫెసిటిలేషన్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. ఇతర జిల్లాల ఓటర్లలకు సంబంధించి నెల్లూరు దర్గామిట్టలోని జిల్లా పరిషత్ బాలుర



హైస్కూల్లో ఫెసిటిలేషన్ సెంటర్ ను ఏర్పాటు చేశామన్నారు. సుమారు 20 వేల మందికి పైగా ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వినియోగించుకోనున్నట్లు కలెక్టర్ చెప్పారు.

### ఒకరోజు క్యాజువల్ లీవ్ మంజూరు

ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులు వారికి కేటాయించిన ఫెసిలిటేషన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఎలక్షన్ కమిషన్ ఒకరోజు క్యాజువల్ లీవ్ మంజూరు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ ల ద్వారా పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలకు సంబంధించి తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు.

## గత నాలుగేళ్లుగా రూరల్ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి శూన్యం- ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల



**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్)** ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసిన ముఖ్యమంత్రి భారతదేశంలో ఎవరైనా ఉన్నారంటే ఒక్క వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఈ మేరకు ఆయన శనివారం సాయంత్రం నియోజకవర్గం లోని 30వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ కూకటి ప్రసాద్ రావు యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచారంలో రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఇక్కడ ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి గడిచిన నాలుగు సంవత్సరాలుగా ఎటువంటి అభివృద్ధి చేయలేదని రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. తాను రూరల్ ఇన్చార్జిగా వచ్చిన ఏడాదిలో దాదాపు 150 కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయడం జరిగిందని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు తెలియజేశారు. ప్రజలకు మంచి చేసి, వారి సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తులని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి హాజరైన ఎన్నికల ప్రచారం నిమిత్తం విచ్చేసిన వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి 30వ ప్రజలు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో 31 డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు నారాయణరెడ్డి, తురక సూరిబాబు, కంటే శ్రీనివాసులు, ముత్తంగి రామయ్య, వడ్డే పార్థసారథి, కైలాసం నవీన్ రెడ్డి, ఓరుపల్లి శ్రీనివాసులురెడ్డి, పెంచలరాజు, కోటయ్య, రాష్ట్ర వైసిపి సంయుక్త కార్యదర్శి వై వి రామిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మల్లెం సుధీర్ కుమార్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సిహెచ్ హరిబాబు యాదవ్, నియోజకవర్గ పరిశీలకులు మల్లు సుధాకర్ రెడ్డి, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి లంక రామ శివారెడ్డి, చెన్నారెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, అయిరెడ్డి సుబ్బారెడ్డి, పిండి సురేష్, ఏసు నాయుడు నాయబ్ రసూల్ స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టీడీపీ కూటమికే మా మద్దతు
## మాదిగల ఆత్మీయ సమావేశంలో సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పందింటి సుబ్బయ్య



**నెల్లూరు (మేజర్ న్యూస్)**రానున్న ఎన్నికల్లో టిడిపి కూటమి అభ్యర్థులకు సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పందింటి సుబ్బయ్య మాదిగ ప్రకటించారు. నెల్లూరు నగరంలోని స్థానిక మహేశ్వరి పరమేశ్వరి కళ్యాణమండపం నందు సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పందిటి సుబ్బయ్య ఆధ్వర్యంలో మాదిగల ఆత్మీయ సమావేశంను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం నెల్లూరు పార్లమెంటరీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మరియు తెలుగుదేశం రూరల్ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. టిడిపి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తనకు మద్దతు పలికిన సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ నేతలకు ధన్యవాదాలు తెలియజేశారు. నెల్లూరు ఎంపీగా గెలిచిన తర్వాత మాదిగలతో తన సొంత విపిఆర్ కన్వర్షన్ హాల్లో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. రూరల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తమకు మద్దతు తెలిపేందుకు పెద్ద ఎత్తున మాదిగల రావడం అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరు రూరల్ లో తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు కాకి శ్రీనివాసులు, టిడిపి నేత మాతంగి కృష్ణ, ప్రసాద్ రావు బిజెపి నేత బర్రె శ్రీనివాసులు, పలిగిరి చిన్నయ్య, సాల్మాన్, తదితరులు పాల్గొన్నారు

## చివరి విడత ఎన్నికల శిక్షణ తరగతులు పూర్తి
## - రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్.,



**నెల్లూరు కార్పొరేషన్ (మేజర్ న్యూస్)**చివరి విడత ఎన్నికల శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకుని , వివిధ అంశాలపై విషయ పరిజ్ఞానం పెంచుకోవాలని 117 - నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి / కమిషనర్ వికాస్ మర్మత్, ఐ,ఏ,యస్., సూచించారు. పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు, సెక్టర్ అధికారులకు స్థానిక డి.కె. మహిళా కళాశాలలో చివరి విడత ఎన్నికల శిక్షణలో బాగంగా శనివారం శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.ఓ. మాట్లాడుతూ చీఫ్ ఎలక్షన్ కమిషన్ వారి ఆదేశాల మేరకు, జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు శిక్షణ తరగతులను నిర్వహించి పి.ఓ, ఏ.పి.ఓ.ల విధి విధానాల గురించి క్షుణ్ణంగా వివరించామని, శిక్షణలో అన్ని అంశాలపట్ల ఉత్తమ తర్ఫీదును ఇచ్చి సందేహాలకు తావులేకుండా వివరించామని తెలిపారు. అనంతరం శిక్షణలో పొందిన పరిజ్ఞానాన్ని పరిశీలించేందుకు ఎన్నికల అధికారులకు నమూనా పరీక్షను నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అదనపు కమీషనర్ శర్మధ, ఏ.ఆర్.ఓ దేవీ కుమారీ, ఏ.ఈ.ఆర్.ఓ ప్రసాద్ రావు, టి.పి.ఆర్.ఓ. ప్రసాద్ మేనేజర్ ఇనాయతుల్లా, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## మేం సిద్ధం సభకు బయలుదేరిన 20 వ డివిజన్ నాయకులు కార్యకర్తలు-రావు శ్రీనివాసరావు.



**నెల్లూరు పొలిటికల్ న్యూస్ :** జగనన్న మేము సిద్ధం సభకు రావు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 20 వ డివిజన్ నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. ఈ సందర్భంగా రావు శ్రీనివాసరావు మాట్లాడుతూ జగనన్న మీద ఉన్న అభిమానంతో జగనన్న మేము సిద్ధం సభకి 20వ డివిజన్ నుండి నాయకులు కార్యకర్తలు 200 మంది జై జగన్ అంటూ ఆదాలన్న నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు చేస్తూ బైక్స్ ఆటోల్లో బయల్దేరి వెళ్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ నాయకులు ఆరుగుంట రాజారెడ్డి జిల్లా మహిళా సెక్రెటరీ పోతురాజు రమాదేవి,పోలంరెడ్డి నాగేశ్వర్ రెడ్డి,మారేళ్ల రాజశేఖర్,చిన్న గోవిందు,చిన్నా,కోవూరు ప్రకాష్,హరి రెడ్డి,సుజాత,చైతన్య, శ్రీనాధ్,చింటూ,డ్యానీ,రంగనాధ్, శేషయ్య,పసల రమణయ్య, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.


**FORMAT C-1**

**This may be published in Newspaper and TV from the day following the last date for withdrawal of candidature and up to two days before the date of Poll**

**Format C-1**

***(for candidate to publish in Newspapers, TV)***

**Declaration about criminal cases**

*(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme court in WP (Civil) No. 536 of 2011 (Public interest Foundation &Ors VsUnion of India &Anr.)*

Name and address of Candidate: **INTURI NAGESWARA RAO S/o Late INTURI SUBBARAO, 5-32, Nekunampuram Alias Pokur, Voletivaripalem Mandal, S.P.S.R.Nellore District, Andhra Pradesh State - Pin: 523113.**

Name of Political Party: **TELUGU DESAM PARTY**

(Independent candidate should write "independent" here)

Name of Election : **Election to the Legislative Assembly of. ANDHRAPRADESH(State)**

*Name of Constituency: **_109-KANDUKUR Assembly constituency.**

I **INTURI NAGESWARA RAO**(Name of candidate) , a candidate for the above mentioned election, declare for public information the following details about the my criminal antecedents:

**(A) Pending criminal cases**

| Sl.No. | Name of Court | Case No. and dated | Status of case (S) | Section (S) of Acts concened and brief description of offence (S) |
|---|---|---|---|---|
| 1 | Judicial First-class Magistrate, Addanki. | FIR No.220/2023 Martur P.S. Dt. 19-09-2023 | Pending | Sec 143,188,341,&149 IPC Unlawful assembly,common object disobedience, wrongful restraint |
| 2 | ADDL Junior civil judge court, Kandukur | FIR NO. 122/2023 KANDKUR TOWN P.S, Dt.11-9-2023, | Pending | Sec 151 Cr.P.C Apprehension of commitment of offence |
| 3 | ADDL Junior civil judge court, Kandukur | FIR NO 104/2023 KANDUKUR TOWN P.S Dt 4/8/2023 C.C.No. 876/2023 | Summons | Sec 341, 188 R/w 34 IPC, 30 PA-1861 unlawful assembly, ccom-mon object disobedience, wrongful restraint |
| 4 | ADDL Junior civil judge court, Kandukur | CRIME NO.99/2023 ULAVAPADU P.S Dt. 01/8/2023 | Pending | Sec 341,506 R/W 34 IPC unlawful assembly, ccommon object disobedience, wrongful restraint |
| 5 | ADDL Junior civil judge court, Kandukur | FIR NO. 32/2023 KANDKUR TOWN P.S Dt. 17/2/2023 C.C.No. 927/2023 | Summons | Sec 143,188,290, 341,&149 IPC Public nuisance unlawful assembly, wrongful restraint |
| 6 | ADDL Junior civil judge court, Kandukur | CRIME NO 6/2023 Dt. 7/1/2023 KANDUKUR TOWN P.S C.C.No. 189/2024 | Summons | Sec 143,188,283, 286,R/w 149 IPC unlawful assembly,obstruction of public way, rash, negligent endanger to human life, disobe-dience, wrongful restraint |
| 7 | VII Add'l District & secessions judge court, ONGOLE | CRIME NO.203/2022 KANDUKUR TOWN P.S Dt. 28-12-2022 SC.SPL NO. 71/2023 | Pending | Sec 304-II R/w 34 IPC R/w Sec 3 to 5 of SC,ST (prevention) act Causing death due to stamped in a road show and allegation of SC ST cast Atrocity |
| 8 | ADDL Junior civil judge court, Kandukur | CRIME NO. 156/2022 KANDKUR TOWN P.S Dt.25-08-2022 C.C.No. 167/2023 | Pending | Sec 143,188,290, 341,&149 IPC Public nuisance unlawful assem-bly,wrongful restraint |
| 9 | ADDL Junior civil judge court, Kandukur | CRIME NO 49/2024 17-4-2024 KANDUKUR TOWN P.S | Pending | Sec 171 (E) IPC, & 123(3) R/w136(2) (b) of R.P.Act Allegation of bribe and using race, caste, community or language for thepurpose of seekingvotes. |
| 10 | ADDL Junior civil judge court, Kandukur | CRIME NO. 137/2013 KANDUKUR TOWN P.S. 13-07-2013 | Pending | Sec 107 of Cr.P.C. Unlawful assembly, Apprehen-sion of commitment of offence |
| 11 | ADDL Junior civil judge court, Kandukur | CRIME NO.06/2020 KANDKUR TOWN P.S. | Pending | Unlawful assembly, Apprehen-sion of commitment of offence |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of orders(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| NOT APPLICABL | Not Applicable | Not Applicable | Not Applicable |
| NOT APPLICABL | Not Applicable | Not Applicable | Not Applicable |
| NOT APPLICABL | Not Applicable | Not Applicable | Not Applicable |

I have given full and up to date information to my political party about all pending criminal cases against me and about all cases of conviction as given in paragraph (5) and (6).

**Sd/- INTURI NAGESWARA RAO, Kandukur.**